# కర్నూలు | నంద్యాల వార్త

1 ఫిబ్రవరి , 2025 శనివారం పేజీలు 4


## ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలను పూర్తిచేస్తాం : జిల్లా కలెక్టర్



**బేతంచర్ల/నంద్యాల, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధిః** బేతంచర్ల మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, ఐటిఐ కాలేజీ, వాల్మీకి భవనం, ఎంఎస్ఎంఈ భవన యూనిట్లు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ తదితర పనులు దాదాపు పూర్తి కావచ్చాయని అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం బేతంచెర్ల మండలంలోని అసంపూర్తిగా ఉన్న భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 36 కోట్లతో నిర్మిస్తున్న బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, ఐదున్నర కోట్లతో నిర్మిస్తున్న ఎంఎస్ఎంఈ భవన యూనిట్, ఏడున్నర కోట్లతో నిర్మిస్తున్న ఐటిఐ జూనియర్ కాలేజీ, రెండు కోట్ల నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ వాల్మీకి భవనము, 80 లక్షలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని పెండింగ్లో ఉన్న బిల్లులను ప్రభుత్వానికి నివేదించి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కలెక్టర్ తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో 148 టాయిలెట్లకు రన్నింగ్ వాటర్, త్రాగునీటి వసతి కల్పించామన్నారు, విద్యుత్ బిల్లులు పెండింగ్లో ఉన్నప్పటికీ విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించామన్నారు. పాఠశాలలో చదువుతున్న 441 మంది పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిని దత్తత తీసుకొని 100 ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయండి

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధిః** స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ సహకార సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాలపై సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, పర్యావరణ అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్య సమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారి లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జా తీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అనంతరం కోపరేటివ్ సొసైటీ బ్యాంకు ద్వారా ఐదు మంది రైతులకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు చొప్పున పంట రుణాలు చెక్కులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు




# స్త్రీ నిధి స్కీమ్‌లో.. అవినీతి జలగ

- పర్సెంటేజీలు దండుకుంటున్న వైనం
- సభ్యులకు తెలియకుండానే రుణాలు
- సొంతానికి వాడుకుంటున్నారన్న ఫిర్యాద



**రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేసి మహిళలకు ఆర్థిక చేయూతను ఇవ్వడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన స్త్రీ నిధి పథకంలో అవినీతి జలగలు బయలుదేరాయి. స్వయం సహాయక సభ్యులను ప్రోత్సహిస్తూ సంఘాల బలోపేతానికి కృషి చేయాల్సిన స్పేర్ స్త్రీ నిధి సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. స్వయం సహాయక సంఘాల్లోని నిరక్ష్యరాసులైన పేద మహిళల అవసరాన్ని ఆసరాగా తీసుకుని అందినకాడికి దండుకుంటున్నారనే .. ఫిర్యాదులు పెరుగుతున్నాయి.**

**ఆలూరు రూరల్, జనవరి31, ప్రభాతవార్త:** ఆలూరు మండలానికి దాదాపుగా రూ.5.20కోట్లు మంజూరు కాగా అందులో మొత్తం 1065 గ్రూప్‌లు, 4 సీసీలు, 27 మంది బుక్ కీపర్లు ఉన్నారు. గ్రూప్‌లకు రుణాలు మంజూరైతే చాలు గద్దల్లా వాలిపోయి ఒక సభ్యురాలి వద్ద రూ.500ల నుండి రూ.1000ల వరకు వీవోఏలు వసూళ్ల చేస్తున్నట్లు తెలిసింది. నెలసరి వాయిదాలు చెల్లించలేని సందర్భంలోను పాస్ పుస్తకాల్లో సంతకాలు చేయడానికి సైతం ముక్కుపిండి వసూళ్ల చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రూప్ సభ్యులు ఒక్కొక్కరు నెలకు రూ.200లు చొప్పున పొదుపు చేసుకుంటుంటారు. అయితే దీన్ని బుక్‌లో రాసేందుకు ఒక్కొక్క సభ్యురాలి నుంచి రూ.100లు చొప్పున వసూళ్ల చేస్తు_న్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో రుణం పొందిన సభ్యులు నెలసరి వాయిదాలు కూడా లీడర్లే వసూళ్ల చేసి సభ్యులు బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. అయితే ఆలూరు మండలంలో 4 సీసీలు ఉన్నారు. అయితే గత ఆరు నెలల నుండి గ్రూప్‌లకు సీసీల ద్వారా రుణాలు మంజూరు చేయించే సమయంలో ఒక్కొక్క సభ్యురాలి నుంచి రూ.500ల నుండి రూ.1000ల వరకు కమిషన్ పేరుతో అక్రమంగా వసూళ్ల చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే నెలవారిగా వసూళ్ల చేసిన వాయిదా సొమ్మును కొంత మంది వీవోఏలు బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా సొంతానికి వాడుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఉన్న పొదుపు సంఘాల లీడర్లు డబ్బులు సొంతానికి వాడుకుని సభ్యులను ఇబ్బంది పెడుతున్న సంఘటనలు ఉన్నాయని తెలిసింది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఇలాంటివి ఇంకా జరుగుతున్నాయ్న ఆరోపణలు ఉన్నాయి. పుస్తకాల్లో సంతకాలు చేసినందుకు సైతం రూ.100లు చొప్పున వసూళ్ల చేస్తున్నారు. ఎందుకివ్వాలని ప్రశ్నిస్తే సభ్యత్వం రద్దు చేస్తామని సభ్యులను బెదిరిస్తున్నట్లు తెలుస్తుంది. పై విషయం పై ఆలూరు ఏపీఎం ఆంజనేయులును వివరణకోరగా ఇదే విషయం పై గ్రామాలతోపాటు గ్రూప్ సభ్యులతో మీటింగ్ ఏర్పాటుచేసుకుని ఎవరైనా అలాంటి వసూళ్లకు పాల్పడుతుంటే నా దృష్టికి తీసుకురావాలని సభ్యులకు తెలియజేసినట్లు ఏపీఎం తెలిపారు.

## ఆళ్లగడ్డ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలి

**– అభివృద్ధికి అన్నివిధాల కృషి**
**– ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**ఆళ్లగడ్డ. జనవరి 31, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ అభివృద్ధికి మురికి కాల్వలు, రోడ్లు, మౌలిక వసతులు అన్నింటికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలని ఆళ్లగడ్డ అభివృద్ధికి అన్నివిధాల కృషిచేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ డా.కె రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హాజరయి మాట్లాడుతూ మున్సిపల్ సమావేశం అంటే ఆళ్లగడ్డ అబివృద్ధి రూపకల్పన అన్నారు. సమావేశం ప్రజలందరికి ఉపయోగపడుతుందని కనుక ప్రతి కౌన్సిలర్ సమావేశానికి హాజరుకావాలన్నారు. వైసీపీ కౌన్సిలరు ఎందుకు కౌన్సిల్సమావేశానికి ఎందుకు హాజరుకావడం లేదో అర్థం కావడం లేదన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. బీసీ కార్పొరేషన్ లోన్లు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అర్హులైన ప్రతిఒక్కరు లోన్లకు అప్లయి చేసుకోవాలన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం మున్సిపల్ గెట్ ఫ్రీ విధానాన్ని మున్సిపల్ మంత్రితో చర్చించి రెండు నెలల్లో పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిశోర్, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల కోసమే పనిచేస్తా..

**– అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యం**
**– ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి : ఆలూరు ఎమ్మెల్యే**



**చిప్పగిరి, జనవరి 31, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తా, అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యం, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వీరాభిమానినని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలో ప్రజల కోసం పనిచేసినందు కోసం పార్టీ తనను గుర్తించి ఆలూరు ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించడంతో తనను ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. దీంతో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం పోరాడుతానన్నారు. అభివృద్ధి చేయడమే తన యొక్క ముందున్న లక్ష్యమని పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది అభివృద్ధి చేయడం కోసం అన్నారు. తాను రైల్వే కాంట్రాక్టర్ అని రైల్వే పనులు చేస్తూ ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేస్తున్నానన్నారు. ప్రజాసేవ చేయడం తనకు సంతృప్తిని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశం దేవుడు తనకు కలుగజేసినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు అవకాశం కల్పించినందుకు రుణపడి ఉంటానన్నారు. ఎల్లవేళల నియోజకవర్గ ప్రజలు తనకు ఫోన్ చేస్తే వారి కోసం వారి సమస్యల కోసం తాను ముందుండి పోరాడుతానన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వైసిపి కుటుంబ సభ్యులను అందరిని కలుపుకొని ఏకతాటిగా నియోజకవర్గ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. రాబోయే రోజుల్లో తిరిగి మంచి రోజులు రావడం ఖాయం.. అందరు బాగుండడం ఖాయమన్నారు. ప్రతి వైసిపి కార్యకర్త సహనం పాటించాలని కోరారు. వైసిపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడతామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం బలోపేతం కోసం ప్రతి గ్రామగ్రామాన ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాటం చేయాలన్నారు. ఏ ఒక్కరు అధైర్య పడవద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## కొత్త సచివాలయంలో.. విధులు

**: వార్తకు స్పందన**
**– సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి : జెడ్పీ సీఈఓ ఆదేశం**



**హాలహర్వి, జనవరి31, ప్రభాతవార్త;** గత నెల 20వ తేదీన గూళ్యం–1 సచివాలయం ప్రారంభించారు... వదిలేశారు..... అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి గూళ్యంలో పర్యటించారు. కొత్తగా నిర్మించిన సచివాలయం భవనాన్ని పరిశీలించారు. సచివాలయం ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు కొత్త సచివాలయంలో సిబ్బంది విధులు నిర్వహించడంలేదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలనే ల్యోంతో రూ.40 లక్షలు నిధులు ఖర్చు చేసి సచివాలయ భవనం నిర్మిస్తే అందులో సచివాలయ అధికారులు విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని సచివాలయ ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేశారు. ఎవరి మాటలు వినకుండా కొత్తగా నిర్మించిన భవనంలోనే సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు డుమ్మా కొడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం ఉద్యోగులు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు ఫీల్డ్ వర్క్ పేరుతో వెళ్లినా, సెలవులపై వెళ్లినా ఖచ్చితంగా ఎంపీడీఓ అనుమతి తీసుకుని వెళ్లాలని ఉద్యోగులను ఆదేశించారు. మండలంలోని 15 సచివాలయాలకు గాను 40 మంది మాత్రమే సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్నారని ఎంపీడీఓ వరలక్ష్మి సీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై సీఈఓ మాట్లాడుతూ ఈ విషయాన్ని కలెక్టర్‌తో చర్చించి సచివాలయాలకు తగిన సిబ్బందిని నియమించేలా కృషి చేస్తామని తెలిపారు. గూళ్యం–1 సచివాలయం భవనానికి చుట్టూ తాత్కాలిక కాంపౌండ్, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి సర్పంచును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వీఆర్వో ఈరప్ప తదితరులు ఉన్నారు.

## ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

**: వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన**
**: సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు**
**: ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ : మంత్రి ఎన్ఎండి ఫరూక్**




**నంద్యాల, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధిః** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు గారికి , మంత్రి నారా లోకేష్ గారికి మంత్రి ఫరూక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేక పోయారన్నరు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్‌లో 360 సేవలను అందుబాటులో ఉంచు తారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చున్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.2.59కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి31, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు శుక్రవారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.2,59,68,400/-ల నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండిల రాబాడిని భక్తులు గత 22 రోజుల్లో సమర్పించడం జరిగింది. ఈ నగదుతో పాటు 64గ్రాముల 200 మిల్లిగ్రాముల బంగారం, 3కేజిల 170 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 590–యుఎస్ఏ డాలర్లు, 100–చైనా యావాన్స్, 5–సౌది అరేబియా రియాల్స్, 2–కువైట్స్ దినార్స్, 10–కెనాడా డాలర్లు, 1090–యుఏఈ దిర్హమ్స్, 14–సింగపూర్ డాలర్లు, 1–ఖత్తార్ రియాల్స్, 1–యూరోస్, 5–23–మలేషియా రింగిట్స్, 45–యుకె ఫౌండ్స్, 240 –అస్ట్రేలియా డాలర్లు, 30–రష్యా రూబెల్స్, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండిల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేప్పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరిదాసు, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## హైకోర్టు బెంచ్ త్వరలో ఏర్పాటు అవుతుంది

**– ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి**



**కర్నూలు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్తః** కర్నూలులో హైకోర్టు బెంచ్ త్వరలో ఏర్పాటు అవుతుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల సిఎం చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాకు హైకోర్టు బెంచ్ఏర్పాటు చేస్తామని హామి ఇవ్వడంతో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా తమ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కేక్‌కట్ చేశారు. అనంతరం అమ్మ హాస్పిటల్ సర్కిల్ నందు టిడిపి శ్రేణులతోకలిసి స్వీట్లు పంచుతూ థా ంక్యూ సిఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తు వాహనదారులకు మిఠాయిలు పంచుతూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, నాగముని, ఎస్ ఫిరోజ్, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి మహేష్‌గౌడ్, టిడిపి నాయకులు పాల్గొనా న్నరు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రతిష్ట ఉత్సవాలు..





**దుద్ది(కోసిగి), జనవరి 31, ప్రభాతవార్త** మండల పరిధిలోని దుద్ది, కోల్మాన్‌పేట గ్రామాల పొలిమేరల్లో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 1వ తేది శనివారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి ఉత్సవాలతో పాటు శ్రీరామ చంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన శివలింగానికి మహాభిషేకం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త గుడిసె రామలింగప్ప, స్వామివారి భక్తులు తెలిపారు. త్రేతాయుగంలో శ్రీ రాముడు అరణ్యావాసం అనంతరం తిరుగు ప్రయాణంలో శివపూజ కోసం తుంగభద్ర నదీతీర ప్రాంతంలో స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించి దానికి ప్రత్యేక పూజలు చేసినట్లు పూరీ ్వకులు తెలిపారన్నారు.. ముఖ్యంగా కౌతాళం మండలంలోని మెళగనూరులో, కోసిగి మండలంలో కందుకూరు, దుద్ది గ్రామ పరిధిలలో, మంత్రాలయం మండలంలోని రాంపురం, నందవరం మండలంలోని గురుజాల గ్రామాలలో శ్రీరామ చంద్రమూర్తి స్వయంగా ఈ శివలింగాలను ప్రతిష్టించాడని తెలిపారు..కాగా ఈ పుణ్యక్షేత్రాలలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాలను పునరుద్ధరించి వాటికి ప్రాణ ప్రతిష్టత చేయడం జరిగిందని, ఇందులో భాగంగానే దుద్ది పొలమేరల్లో వెలసిన శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు..ఈ ఆలయంలో రామలింగేశ్వర స్వామితో పాటు శ్రీ రాజరాజేశ్వరీ దేవి విగ్రహాన్ని కూడా గత ఐదు సంవత్సరాల క్రితం మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థుల చేతుల మీదుగా ప్రతిష్టించడం జరిగిందన్నారు.. శనివారం జరిగే పూజలను రాజయోగి శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి, గణపతి, నవగ్రహాలతో పాటు ధ్వజ స్థంభంకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంతేకాక ఆలయంలో పూజలు చేసి హోమ యజ్ఞం చేపట్టడంతో పాటు గర్భగుడిలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి విగ్రహాన్ని, ఆలయ ప్రాంగణంలో నవగ్రహాలను, గుడి ఎదుట ధ్వజ స్థంభంను ప్రతిష్టించారని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేడు ఎనిమిదోవ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఉదయం 5 గంటలకు శ్రీ గంగాపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, గణేశ్ పూజలను నిర్వహించి, మధ్యాహ్నం అమ్మవారికి, స్వామి వారికి అభిషేక పూజలు, నవగ్రహశాంతి, శాంతి హోమం, మహా మంగళ హారతి, గణారాధన కార్యాక్రమాలు నిర్వహించి వచి ్చన భక్తులకు అన్నదానం చేస్తామన్నారు. కావున సద్భక్తులందరూ ఈ పూజాలలో పాల్గొని అమ్మవారి, స్వామి వారి కృపకు పాత్రులు కావలెనని కోరారు.

## 2400లీటర్ల బెల్లంఊట ధ్వంసం



**బనగానపల్లె, జనవరి31, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అవుకు మండలంలోని కొండమనాయునిపల్లె గ్రామ శివార్లలో విస్తృత దాడులు చేసి 2400లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు బనగానపల్లె ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వర్ధనాదేవి శుక్రవారం తెలిపారు. నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ లక్ష్మణదాస్, హెడ్‌కానిస్టేబుల్ రూప్‌సింగ్, పి.సి.ఓబులేసు, బి.వి. కృష్ణయ్య, నాగరాజు, రవికుమార్‌లతో కలిసి కొండమనాయునిపల్లె గ్రామంలో 2400లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా రాముడు మాట్లాడుతూ నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, అక్రమ మద్యం అమ్మినా చట్టరీత్యా నేరమని, వారి పై చట్టప్రకారం కేసులు నమోదుచేస్తామని ఆయన హెచ్చరించారు. చట్ట వ్యతిరేకమైన పనులు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వైసిపికి రాజీనామా చేసి గెలవండి..!

:- కౌన్సిలర్ సందీప్‌రెడ్డి



**ఆదోని,జనవరి 31,ప్రభాతవార్త:** వైసిపి పార్టీ గుర్తుతో గెలిచి బిజెపిలోకి వెళ్లి రాజకీయం చేయడం కాదు వైసిపి పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీ నుంచి గెలవాలని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమీషనర్ కృష్ణ అధ్యక్షతన మున్సిపల్ చైర్మన్ శాంత కౌన్సిల్ ఆద్వర్యంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. వైసిపి కౌన్సిలర్లు అభివృద్ధికి అడ్డు పడుతున్నారని బిజెపి కౌన్సిలర్లు అన్నారు. దీనికి సమాధానంగా వైసిపి పార్టీలో గెలిచి నేడు బిజెపి అంటే ఎలా మీరు వైసిపి పార్టీకి రాజీనామా చేసి బిజెపి నుండి గెలిచి మాట్లాడండి అని వైసిపి కౌన్సిలర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి



**పత్తికొండ,నవరి 31,ప్రభాతవార్త:** పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో నడిరోడ్డులో ఉన్న విద్యుత్ స్థంభం, ట్రాన్స్‌ఫార్మ ర్‌లను తొలగించాలని ప్రజలు కోరు తున్నారు. ప్రైవేటు కాంప్లెక్స్‌లకు విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఉపయోగం లేకున్నా ఏర్పాటు చేస్తారు. సామాన్య ప్రజలు ఉండే కాలనీల్లో మాత్రం విద్యుత్ స్థంబాలు కావాలని అధికారులను అడిగినా ఎవ్వరు పట్టించుకోరని ప్రజలు మండిపడుతున్నారు. అంబేద్కర్ సర్కిల్‌లో రోడ్డుపక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ గోడలు కూడ లేవని కావున ఎలాంటి ప్రమాదం జరుగకముందే తక్షణమే తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల
### వేతనాలు చెల్లించాలి




**ఆస్పరి,జనవరి 31,ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు తక్షణమే చెల్లించాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు బోయ మునిస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆద్వర్యంలో ఏపిఓ కార్యాలయం ముందు నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధి కూలీలకు సక్రమంగా డబ్బులు అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీల వేతనాలను అకౌంట్‌లో జమచేయాలన్నారు. మండలంలో కూలీలు 5వారాలు పనిచేశారని వారికి వేతనాలు ఇవ్వలేదని దాదాపు 3వారాల డబ్బులు రావాల్సి ఉందని ఇంతవరకు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈసి ఖాజాహుస్సేన్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు రాజు,పాపన్న,ముని,బాబు,రామన్న,సూరి తదితరులున్నారు.

## పెండింగ్ పనులను పూర్తి చేస్తాం..!

:- ప్రజలు ఇంటి,పన్ను చెల్లించాలి

:- సర్పంచ్ కొమ్ము దీపిక,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ



**పత్తికొండ,జనవరి 31,ప్రభాతవార్త:** పట్టణంలో పెండింగ్ పనులను డ్రైనేజీ కాలువలు,సిసిరోడ్లు త్వరితగతిన పూర్తి చేస్తామని అలాగే పట్టణ ప్రజలు ఇంటి,పన్ను సకాలంలో చెల్లించాలని సర్పంచ్ కొమ్ము దీపిక,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,ఈఓ నరసింహుడులు అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి చేసేందుకు వార్డుమెంబర్లు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఇదిలావుండగా మధ్యలో సిపిఐ నాయకులు సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకున్నారు. వికె ఆదినారాయణరెడ్డినగర్‌లో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయనందున సమావేశాన్ని అడ్డుకున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,సురేంద్ర, కృష్ణయ్య, నెట్టికంటయ్య, తిమ్మయ్య తదితరులు అడ్డుకున్నారు. గ్రామసభలో తీర్మాణించి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్, ఈఓలు తెలపడంతో వారు శాంతించారు. అనంతరం యాధావిధిగా సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు పాలభాష,కాలశ్రీ సుంకన్న,లింగన్న,శివ,ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్,పంచాయతీ సిబ్బంది చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, జనవరి31, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకుజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవీరాట్‌కు ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీమాతకు ప్రత్యేక పూజలు



**ఆదోనిలీగల్, జనవరి31, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో వాసవీమాతకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి వాసవీ మాలధారులకు ఇరుముడి, పల్లకి ఉత్సవం, కుంకుమార్చన, వాసవీ హోమం, దీపాలంకరణ సేవ, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం హానరరి చైర్మన్ వి.టి.ప్రకాష్, ప్రెసిడెంట్ కె.టి.జి.శ్రీనివాసులు, సెక్రటరీ కోట్రా వేణుగోపాల్, ట్రెజరర్ జి.శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ టి.జి.రాంప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ వి.త్రివేణి, సెక్రటరీ బి.సంగీత, ట్రెజరర్ హిమబిందు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరిమాతకు విశేష పూజలు

- పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్న ఆర్యవైశ్యులు
- ప్రభుత్వం ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం



**కౌతాళం, జనవరి31, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని నగరేశ్వర ఆలయంలో ఆర్యవైశ్య మండలాధ్యక్షుడు రాఘవేంద్రశెట్టి ఆధ్వర్యంలో శుక్రవారం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ దినం సందర్భంగా పట్టు వస్త్రాల సమర్పణ, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం రాఘవేంద్రశెట్టి మాట్లాడుతూ రాష్ట్రాన్ని చల్లగా చూడాలని వాసవీ అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. పెనుగొండ పుణ్యక్షేత్రాన్ని ప్రతి ఆర్యవైశ్యులు దర్శించుకోవాలని, వాసవీమాతను కొలిస్తే సుఖశాంతులు, ఐశ్వర్యం నిండుగా లభిస్తాయని చెప్పారు. ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ఆర్యవైశ్యుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇందుకు కృషి చేసిన ఆర్యవైశ్య చైర్మన్ దూండీ రాకేష్‌కు, ఆయనతోపాటు కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ పాల్గొని బ్రహ్మాండంగా కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు.

## బిసి రుణాలకు ధరఖాస్తు చేసుకోండి

**గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త :** బిసి కులాలకు చెందిన లబ్దిదారులు బిసి రుణాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని గూడూరు ఎంపిడివో నాగప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి కమ్యూనిటీ వర్గాలకు చెందిన వారికి బ్యాంకు రుణాలను అందిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 1వ తేది నుంచి 7వ తేది వరకు లబ్దిదారులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. రుణాలకు ధరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డుతో పాటు సెల్ నెంబర్,కుల జాబితా దృవీకరణ పత్రాలను జతపర్చాలని పేర్కొన్నారు. అదే విధంగా మెడికల్ షాపును నిర్వహించుకోవాల్సిన వారికి కూడా ప్రభుత్వం సబ్సిడితో బ్యాంకు రుణాలను పొందవచ్చాన్నారు. వీటికీ వారి ఫార్మసి సర్టిఫికెట్స్‌ను పొందపర్చాలని సూచించారు. ప్రభుత్వం బిసిలకు అందజేసే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వికలాంగుల పింఛన్ పరిశీలన

- నకిలీ పింఛన్లను తొలగించేందుకు చర్యలు
- ఎంపీడీఓ వరలక్ష్మి

**హోలహర్వి, జనవరి31, ప్రభాతవార్త;** మండలంలోని దివ్యాంగుల పింఛన్ పరిశీలన చేయనున్నట్లు ఎంపీడీఓ వరలక్ష్మి శుక్రవారం తెలిపారు. మండలంలో మొత్తం 460 మందికి వివిధరకాల దివ్యాంగ పింఛన్లు ఉన్నాయని చెప్పారు. అయితే కొంతమంది వికలాంగులు కాకపోయినా దొంగ సర్టిఫికెట్లు తీసుకుని వికలాంగుల పింఛన్ తీసుకుంటున్నారన్నారు. మండలంలోని 46 మంది మొదటి విడతలో వికలాంగుల పింఛన్ పరిశీలనకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. నకిలీ సర్టిఫికెట్లు పొంది పింఛన్ తీసుకుంటున్న వారికి ఈనెల 12, 13వ తేదీల్లో ఆదోనిలో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందన్నారు. నకిలీ సర్టిఫికెట్లు పొంది పింఛన్ తీసుకుంటున్నట్లు రుజువు అయితే వారి పింఛన్ తొలగించడమే కాకుండా వారిపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పని జాబితాలో పేర్లు వచ్చిన వారు తమ సర్టిఫికెట్లు తీసుకుని ఈనెల 12, 13వ తేదీల్లో ఆదోనికి వెళ్లాలని సూచించారు. ఈమె వెంట సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినం

- భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సోదరుల ర్యాలీ
- వాసవీ మాతకు కుంకుమార్చన, పంచామృతాభిషేకం



**గడివేముల, జనవరి31, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాఘశుద్ధ విధియ శుక్రవారంనాడు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం నుంచి ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, ఆర్యవైశ్య యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జై వాసవీమాత నినాదాలతో, భక్తిభావంతో, ఆర్యవైశ్య సోదరులు, సోదరీమణులు తమ ఐక్యతను చాటుతూ ర్యాలీగా బయలుదేరి అమ్మవారిశాలకు చేరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వసంతలక్ష్మి ముందుగా గణపతిపూజ చేసి తదుపరి అమ్మవారికి క్షీరాభిషేకం, శుద్ధోదక స్నానం, ఫలపంచామృతాభిషేకం చేసిన అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా పూలమాలలతో అలంకరించారు. వాసవీమా అష్టోత్తర శతనామావళి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. వాసవీమాత ఆత్మార్పణ మహోత్సవ యాగం (యజ్ఞం) నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశరు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు బి.మధుసూదన్‌గుప్తా, కమిటీ సభ్యులు ఈపూరి రాఘవేంద్ర, నరహరి మల్లికార్జున, గ్రందే తరుణ్, రేపూరి మల్లికార్జున, ఈపూరి మహేష్‌బాబు, చాటకొండ సుమన్, పాలూరు లక్ష్మినారాయణ, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, యువతీ, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## శనగ పంట కోత ప్రయోగం



**నంద్యాల టెక్కె, 31 జనవరి, ప్రభాతవార్త:** నంద్యాల మండలం మూలసాగరం పరిధిలో శుక్రవారం శనగ పంట కోత ప్రయోగంను నిర్వహించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జె.వేణుగోపాల్ పర్యవేక్షణ అధికారిగా హాజరై కోత ప్రయోగాన్ని పర్యవేక్షించారు. నాలుగు పంటలకు కోత ప్రయోగం నిర్వహించగా మొదటి ప్రయోగం కింద 2100, రెండో ప్రయోగం కింద 1850, మూడో ప్రయోగం కింద 1470, నాలుగవ ప్రయోగం కింద 1350లు దిగుబడి వచ్చిందని దిగుబడి ఆధారంగా శనగ పంటకు భీమా వర్తిస్తుందని పర్యవేక్షణ అధికారి తెలిపారు. ఈకార్యక్రమంలో డీవైఎస్ఓ ఎంవీ.రమణయ్య, ఏఎస్ఓ ప్రహ్లాద, ఏఈఓ జి.రవికుమార్, ఎంపీఈఓ ఇంద్రాణి, వీఆర్ఓ శ్రీనివాసులు, తలారి బ్రహ్మం, రైతులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర భజన పోటీల విజేతలకు
## బహుమతులు ప్రధానం



**ఆస్పరి,జనవరి 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలసిన శ్రీశ్రీ చింతలాముని,నల్లారెడ్డి స్వాముల 35వ ఆరాధన ఉత్సవాన్ని పురస్కరించుకుని అంతర్‌రాష్ట్ర(రెండు తెలుగు రాష్ట్రాల)భజన పోటీలను ఆలయ ధర్మకర్త పార్వతి ఆద్వర్యంలో ఈ నెల 30వ తేదీన రాత్రి నిర్వహించారు. ఈ భజన పోటీలలో గెలుపొందిన భజన బృందాలకు శుక్రవారం బహుమతులు ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రం అలంపూర్ శివ పంచాక్షరీ టీం మొదటి స్థానంలో నిలవడంతో రూ.25వేలు,2వ బహుమతి ముక్కెళ్ల గ్రామానికి చెందిన మారుతి భజన బృందం రూ.20వేలు,3వ బహుమతి మండ్లవానిపల్లె గ్రామానికి చెందిన వీరాంజనేయ బృందం రూ.15వేలు,4వ బహుమతి శంకరాపురం వెంకటేశ్వర భజన మండలికి రూ.11వేలు,5వ బహుమతి మడుగుపల్లె భైరవస్వామి భజన మండలికి రూ.10వేలు,6వ బహుమతి గోవిందిన్నె గ్రామానికి చెందిన మూల పెద్దమ్మ భజన మండలికి రూ.9వేలు,7వ బహుమతి హలిగేర గ్రామానికి చెందిన ఆంజనేయ భజన మండలికి రూ.8వేలు,8వ బహుమతి తురవగల్లు గ్రామానికి చెందిన సీతారామ భజన మండలికి రూ.6వేలు,9వ బహుమతి గోపరాజుపల్లె గ్రామానికి చెందిన కోటకొండ భజన మండలికి రూ.5వేలు,10వ బహుమతి దొడగొండ గ్రామానికి చెందిన లక్ష్మీ చెన్నకేశవ భజన మండలికి రూ.3వేలు నగదును అందచేయడం జరుగుతుం దన్నారు. ఈ భజన పోటీలకు దాదాపు 21టీంలు కలిశాయన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న, గ్రామపెద్దలు రంగన్న, హరినాథ్‌రెడ్డి, నల్లారెడ్డి, సిద్దయ్య స్వామి,లింగన్న, సచివాలయ కన్వీనర్ రాజన్న,దస్తగిరి, మునిస్వామి, వెంకటేష్, నల్లన్న,రంగముని, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారమే వేతనాలు

**కొత్తపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:** కొలతల ప్రకారమే వేతనాలు అందుతాయని ఎంపీడిఓ మేరీ ఉపాధి హామి కూలీలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామశివారులో జరుగుతున్న ఉపాధి హామిపథకం పనులను పరిశీలించారు. ముందుగా కూలీల మస్టర్‌లను తనిఖీచేసి కూలీలకు పలుసూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి వేతనదారు పనిచేసిన తరువాత పూర్తిగ నాలుగు గంటలు పనిప్రదేశంలో ఉండాలన్నారు. అదేవిధంగా ఉదయం మొదటి ఫోటో, మధ్యాహ్నం రెండవ ఫోటో రెండుసార్లు ఫోటోలు దిగకపోతే ఆరోజు పనులకు హాజరుకాన్నట్లే అన్నారు. కూలీలు నిర్ధేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు. కొత్త జాబ్‌కార్డు పొందదలిచిన వారు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పాతవాటిలో చేర్పులు మార్పులు చేసుకోవాలనుకుంటే ఆర్జీ పెట్టుకోవాలన్నారు. మస్టర్‌ల హాజరు వేయుటలో మేటీలు తప్పులు దొర్లకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈమె వెంట ఏపీఓ హరికృష్ణ, ఇంచార్జీ ఈఓఆర్డీ పార్థసారధి, ఫీల్డ్ అసిస్టెంట్ కళ్యాణ్‌కుమార్ ఉన్నారు.

## విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు

**కర్నూలు మున్సిపల్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని నగర పాలక కమిషనర్, నోడల్ అధికారి ఎస్ రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ హైస్కూల్ మామిదాలపాడు మండల పరిషత్ ప్రాదమిక పాఠశాలలను కమిషనర్ పరిశీలించి నమోదు ప్రక్రియను ఆరాతీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవోనం.117 ఉపసంహారణలో భాగంగా విద్యార్థుల సంఖ్య బట్టి పాఠశాలల క్లస్టర్‌లుగా వర్గీకరణ చర్యలు తీసుకుంటుందన్నారు. కర్నూలు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పది క్లస్టర్‌లుగా విభజించేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నామన్నారు. ప్రతిక్లస్టర్‌కు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉంటారని వారిపై ఎంఈఓలు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ-2 విజయకుమారి, అయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## వలస వద్దు..ఉన్నచోట ఉపాధి ముద్దు..!

:- ఏపిఓ కృష్ణమూర్తి



**ఆదోని,జనవరి 31,ప్రభాతవార్త:** గ్రామాల్లో రైతులు,కూలీలు వలసలు వెళ్లకుండ ఉన్నచోట ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని వలసలు వద్దు ఉన్నచోటే ఉపాధి ముద్దు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం ఉపాధి పనులను చేస్తే రూ.300లు దాకా కనీస వేతనం పడుతుందన్నారు. స్వగ్రామాలను వదిలి వలసలు వెళ్లిన చోట కొందరు అనారోగ్యాలకు కారణమై మరికొందరు ప్రమాదాలకు గురై ఎన్నో అవస్థలు పడుతున్నారని ఇలా కాకుండ ప్రభుత్వం గ్రామాల్లోనే కల్పించిన ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ అన్నారు.

## విత్తన శుద్ధి కేంద్రాలపై దాడులు

**నంద్యాల టెక్కె, 31 జనవరి, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా దాడులు చేశారు. భవ్య సీడ్స్, శ్రీశ్రీ భారతి, ఆర్‌కే ఆగ్రో ఇండ్రస్టీస్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పవన్ కిశోర్, విశ్వనాథ్, వ్యవసాయ సహాయ సంచాలకులు డి.రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావులు తనిఖీలు చేపట్టి హెచ్‌టీ కాటన్ టెస్టులు నిర్వహించి నెగటివ్‌గా నిర్ధారించారు. విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే శుద్ధి చేయాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జై భీమ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆదోనిలీగల్, జనవరి31, ప్రభాతవార్త;** ఆదోని డిపోలో శుక్రవారం జై భీమ్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని డిపో మేనేజర్ రఫిక్ అహ్మద్, ట్రాఫిక్ సిబ్బంది మల్లికార్జున చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ జై భీమ్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. డిపో పరిధిలో సిబ్బంది సర్వీసులు సమయపాలన పాటిస్తూ, ప్రతి ఉద్యోగికి తమ ఆరోగ్యం కాపాడుకుంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. శివరాత్రి స్పెషల్ సర్వీస్ గురించి వివరించారు. ప్రయాణికులకు ముఖ్యంగా శివస్వాములకు మంచి సర్వీస్ చేస్తూ డిపో ఆదాయం పెంచి, ముఖ్యంగా ఆర్టీసీ ప్రవేశపెట్టిన కార్గో 50 కేజీల వరకు డోర్ డెలివరీ సదుపాయం ప్రతి ఉద్యోగి వ్యక్తిగతంగా కనీసం ముగ్గురికి నాన్‌లోకల్ వారికి పార్శిల్ పంపాలన్నారు. ఆ తర్వాత ప్రయాణికులకు, ప్రజలకు అవగాహన కల్పించి, సంస్థ ఆదాయం మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ డిపో కార్యదర్శి హరిబాబు, నాయకులు ఆరోగ్యప్ప, సక్రప్ప, గోవిందు, ఆంజనేయులు, ఉలిగప్ప, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి31,ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు విజయవాడ వాస్తవ్యులు సి.లక్ష్మి సుదాకర్ దంపతులు రూ.2,02,232/-ల విరాళమును శుక్రవారంనాడు దాతలు పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి31,ప్రభాతవార్త:** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం,పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## వాట్సప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకోండి



**దేవనకొండ,జనవరి 31,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకోవాలని ఐటిడిపి తాలుక అధ్యక్షులు రామాంజినేయులు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్ సేవలను విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా తొలివిడత 161సేవలు ఉన్నాయని వాటిలో దేవాదాయ, విద్యుత్,ఆర్టీసి, రెవెన్యూ, అన్నాక్యాంటీన్, సిఎంఆర్‌ఎఫ్, మున్సిపల్ శాఖల సేవలు ప్రజలు వినియోగించుకోవచ్చని అన్నారు. రెండో విడతలో భాగంగా 360సేవలను అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు. ప్రభుత్వం కేటాయించిన ఈ వాట్సప్ నెంబర్‌కి 9552300009 ఏ సర్టిఫికేట్ కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండ ఈ నెంబర్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌లో సులభంగా పొందవచ్చున్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తాం..

**:-పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను మార్చి కల్లా అందిస్తాం..**
**:-కోసిగి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా విద్యుత్‌శాఖ ఇంజనీరింగ్ అధికారి ఉమాపతి..**



**కోసిగి, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులందరికీ నాణ్యమైన విద్యుత్‌ను 9 గంటల పాటు నిరంతరంగా సరఫరా చేస్తామని, ముఖ్యంగా రైతులుదరఖాస్తులు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్‌లను ఈ ఏడాది మార్చి నాటికి అందిస్తామని జిల్లా విద్యుత్ శాఖ అధికారి(ఎస్ఈ) ఉమాపతి అన్నారు.శుక్రవారం ఆయన జిల్లాలోని పలు విద్యుత్ సబ్ స్టేషన్‌లను తనిఖీ చేసారు. ఇందులో భాగంగా కోసిగి మండలంలోని వందగల్లు, కోసిగి విద్యుత్ సబ్‌స్టేషన్‌లను తనిఖీ చేసి ఆయా స్టేషన్‌ల పరిధిల్లో ఓల్టేజీ సమస్యలను, వివిధ రకాల సమస్యలను విద్యుత్ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు .అనంతరం ఎస్ఈ ఉమాపతి మాట్లాడుతూ జిల్లాలోని ఎమ్మిగనూరు, బనవాసి, పెద్దకడబూరు, కౌతాళం, కోసిగి, వందగల్లువిద్యుత్ సబ్ స్టేషన్‌లను పరిశీలించినట్లు తెలిపారు .ముఖ్యంగా ఈ సబ్ స్టేషన్‌లలో ప్రతి నెల రెండో శనివారం విద్యుత్ నిర్వహణ పరిస్థితినిపకడ్బందీగా చెక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా రైతులు 7,500 వరకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కోసం దరఖాస్తుచేసుకున్నారని, వాటిలో చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఇక కోసిగి మండలంలో సుమారు 220 వరకు పెండింగ్‌లో ఉంటాయనివీటన్నింటిని ఈ ఏడాది మార్చి కల్లా అందజేస్తామన్నారు.. అయితే గతంలో సీనియార్టీ ప్రకారం 2024 ఆగస్టు వరకు పలు ట్రాన్స్‌ఫార్మర్లుఅందజేసామన్నారు..రైతుల సూచలన మేరకు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తామని తెలిపారు..విద్యుత్ బిల్లుల గురించిమాట్లాడుతూ జిల్లాలో ప్రతి నెల వంద శాతం విద్యుత్ బిల్లులు వసూలు అవుతున్నాయని బిల్లుల వసూళ్లలో సిబ్బంది పనితనం మెరుగ్గాఉందన్నారు..ఇక వలస వెళ్లిన వారి బిల్లులను సిబ్బంది వారికి ఫోన్ చేసి వసూళ్లు చేస్తున్నారని, ఇందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు.. ఎక్కడైన విద్యుత్ సమస్యలు తలెత్తితే, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తులకు గురైనా, విద్యుత్ స్థంభాలు దెబ్బతిన్నట్లయితేతమ దృష్టికి తీసుకు రావాలని సిబ్బంది వెంటను వాటిని రిపేర్ చేసేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ముఖ్యంగా లోవోల్టేజీ సమస్యఉన్న ప్రాంతంలో కొత్తగా మరొక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో కోసిగి విద్యుత్ ఏఈ వీరేష్, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రంలో అభివృద్ధి పనులను చూసి వైసీపీ విషం కక్కుతుంది



**గోనెగండ్ల జనవరి 31 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చెపడుతున్న అబివృద్ధి పనులను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విషయం కక్కుతున్నారని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు.శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు మాసాలకే రాష్ట్ర వ్యాప్తంగా పలు సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను చేపడుతుందని అందులో బాగంగా బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం 2024-25 అర్థిక సంవత్సరంకు గాను రూ.897.79 కోట్లను కేటాయించిందని ఆయన తెలిపారు.ఈనిధులతో బీసీలకు స్వయం ఉపాధి,రుణాలు అందించడం,నైపుణ్య అభివృద్ధికి ప్రోత్సహించడం,వారికి కావాల్సిన ఆర్థిక సహాకారం అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు.కూటమి ప్రభుత్వంకు బీసీలపై ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు.సీఎం చంద్రబాబునాయుడు,నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుతుస్తుందని ఆయన తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం పాలనలో బీసీ కార్పోరేషన్ నిర్వీర్యం అయిపోయిందన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే బీసీ కార్పోరేషన్‌కు పూర్వ వైభవం వచ్చిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాముడు,వెంకటేశ్వర్లు ,గోపాల్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గుర్తింపులేని నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి



**కర్నూలు విద్య, జనవరి 31, ప్రభాతవార్త:** గుర్తింపులేని నారాయణ పాఠశాలను సీజ్‌చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షుడు కె రమణకుమార్(ఎంఎస్ఎఫ్) మైఖేల్ డిమాండ్ చేశారు. నగరంలోని ఏ క్యాంపు నందు గల నారాయణ పాఠశాల ముందు ధర్నా నిర్వహించిన అనంతరం డిప్యూటి డిఈఓకు వినతిపత్రం అందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపులేకుండా నిబంధనలకు విరుద్దంగా ధనమే ధ్యేయంగా బహిరంగంగా అడ్మిషన్లు నిర్వహిస్తు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలన్నారు. పాఠశాలలో బోధించే టీచర్లతో అడ్మిషన్ల పేరుతో వీధుల చుట్టు తిప్పుతూ అధ్యాపకులను వేధిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సూర్య, రాము, ఆస్లాం, కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శేషశయనారెడ్డి నగర్‌లో ఇంటిలో విధుయత్ షార్ట్ సర్క్యూట్



**నందికొట్కూరు,జనవరి 31,ప్రభాతవార్త:** పట్టణంలోని శేషశయ నారెడ్డి నగర్‌లోని దూదేకుల శకునాభీ ఇంటిలో విధ్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో మంటలు చెలరేగడంతో చుట్టుప్రక్కల వారు భాధితురాలికి సమాచారం ఇవ్వడంతో ఆమె వచ్చి చూడగా అప్పటికే మంటల్లో టీవీ, ఫ్రిడ్జి, ఇంటిలోని నిత్యావసర వస్తువులు, బట్టలు పూర్తిగా ధగ్ధం అయ్యాయని దాదాపు రూ.80వేల వరకు నష్టం వాటిల్లిందని ఆమె తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే తహసిల్దార్ బి.శ్రీనువాసులు, విధ్యుత్ శాఖ ఏఈ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



**రుద్రవరం, జనవరి 31, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు రుద్రవరం ఆర్య వైశ్యసంఘం ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వేదపండితులు కౌసి విశ్వనాధశర్మ, జగన్ శర్మల ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని అలంకరించి ధూపదీప నైవేద్యాలతో ఆర్చన మరియు మంగళహారతి నిర్వహించారు. పూజ అనంతరం గణపతిహోమం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలుఅందజేశారు. సాయంత్రం అమ్మవారి పల్లకీ గ్రామోత్సవం నిర్వహించి తదుపరి కుంకుమార్చన మంగళహారతి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు సోలవేటి సూర్యనారాయణ, కోశాధికారి పేరుమాళ్ళ నరసింహయ్య, సంఘ పెద్దలు లింగం వెంకట రంగనాయకులు, కమిటీ సభ్యులు సత్యనారాయణ, మురళీ కృష్ణ, గోవిందరాజు, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, సుబ్రమణ్యం, సురేష్, శ్రీనివాసులు, రమణ, మోహన్ కృష్ణ, కృష్ణమూర్తి, రాజేష్‌కుమార్, లక్ష్మీనరసయ్య, యువజన సంఘం సభ్యులు భరత్, వెంకి, మహేష్, సురేంద్ర, రంజీత్, పవన్, శ్రీనివాసులు, గురు, యశ్వంత్‌కృష్ణ, సురేంద్రబాబు, నవీన్, మణికంఠ, ప్రహ్లాద, శివ, సుదర్శన్ ఆర్యవైశ్యులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు హామిమేరకు కర్నూలుకు హైకోర్టు బెంచ్ రాబోతుంది



**కర్నూలు హాస్పిటల్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కానుందని కర్నూలు ఫార్మలెంట్ టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షుడు కెయి జగదీష్ వెల్లడించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు దాసెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్‌బట్ మరియు న్యాయవాదులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి రాజధాని లేని సమయంలో 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ వెనకబాటు తనాన్ని దృష్టిలో వుంచుకొని రాయలసీమ ముఖద్వారమైన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు ప్రజాగళంలో హామిఇచ్చారని ఇచ్చిన హామి మేరకు అడుగులు వేశారని వారికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ నాయకులు చేతగాని మాటలు మాట్లాడుతూ సాక్షి పేపర్ చానల్స్‌లో తప్పుడు వార్తలు మాట్లాడుతున్నారని అందుకే వారిని ప్రతిపక్షంలో కూడ కూర్చోకుండా ఇంటికి పంపారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీహరి, హరినాధ్ చౌదరి, మద్దేష్, గణేష్‌సింగ్, నాగముని తదితరులు పాల్గొన్నారు

## వాసవిమాత ఆత్మార్పణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షదాయకం - ఆర్యవైశ్యులు



**కొలిమిగుండ్ల, జనవరి31, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేట గ్రామంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షదాయకమని కొలిమిగుండ్ల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బాలు, రమేష్, నవీణ్ శెట్టి పేర్కొన్నారు. తిమ్మనాయునిపేట గ్రామంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆత్మార్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సోదరులు పెద్దఎత్తున అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధికి రూ.896 కోట్ల నిధులు



**కర్నూలు హాస్పిటల్, జనవరి 31, ప్రభాతవార్త:** బీసీల అభివృద్ధికి రూ.896 కోట్ల నిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేటాయించినట్లు నాయి బ్రహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ పేర్కొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల కోసం వివిధ పథకాలకు 896 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం చాల సంతోషకరం అన్నారు. ఈ నిధులు బీసీల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకుంటారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తు రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ బిసి సంక్షేమం సంఘం తరుపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కురువ సంక్షేమం సంఘం డైరెక్టర్‌లు రామకృష్ణ, వెంకటరాముడు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంపేంట రాంబాబు, టిడిపి మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, బిసిసెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణ, టిడిపి నాయకులు కృష్ణాజిరావు, బెస్త వెంకటేష్, బీసీ నాయకులు రమణ, శాలివాహన సంఘం శ్రీనివాసులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్ మేటీరియల్ పంపిణి



**చాగలమర్రి, జనవరి 31, ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైన్స్ మేటిరియల్‌ను రిటైర్డు ప్రిన్సిపాల్ వేముల పోలిశెట్టి శుక్రవారం పంపిణి చేశారు, ఈసందర్భంగా పాఠశాల ఐడికే శాస్త్రీ మాట్లాడుతూ రిటైర్డు ప్రిన్సిపాల్ పోలిశెట్టి పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు సైన్స్ మేటిరియల్ పంపిణి చేశారన్నారు. విద్యార్థులు మంచిగా విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబూబ్ బాష, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజహళ్లిలో ఉపాధి పనులు కల్పిస్తాం -ఎంపీడీవో మణిమంజరి

**-పనికి తగిన కూలీ అందిస్తాం**



**గోనెగండ్ల జనవరి 31 ప్రభాతవార్త :** ప్రతి ఉపాధి కూలీకి పనికి తగిన కూలీ డబ్బులు అందజేస్తామని ఎంపీడీవో మణిమంజరి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోరని గంజహళ్లి గ్రామ శివార్లలో జరుగుతున్న ఉపాధి పనులకు ఎంపీడీవో మణిమంజరి పరిశీలించారు.ఏ పనులు చేస్తున్నారు.ఎప్పటి నుంచి చేస్తున్నారు.ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పిస్తున్నాము ఎవ్వరు బతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వసల వెళ్ల వద్దు అని కూలీలను కోరారు.అలాగే వలసలు వెళ్లితే అక్కడ జరిగే ఇబ్బందులను గురించి కూలీలకు వివరించారు.అక్కడ వచ్చే కూలీ డబ్బులే ఇక్కడ కూడా వస్తామని వలసల వల్ల మీ పిల్లల చదువు దెబ్బ తింటుందని మీ పిల్లల భవిష్యత్ కోసమైనా ఆలోచించాలని కోరారు.అలాగే గ్రామాలలో ఉపాధి పనులు చేస్తే రోజుకు రూ.300 కూలీ వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇసి ఉస్మాన్ బాషా,పీల్డ్ అసిస్టెంట్ , సిబ్బంది పాల్గొన్నారు

## పెన్నా సిమెంట్ పరిశ్రమలో ఉద్యోగాలు ఇవ్వాలని రైతుల ధర్నా



**కొలిమిగుండ్ల, జనవరి31, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఉమ్మాయిపల్లె మరియు తండాకు చెందిన రైతులు శుక్రవారం పెన్నా అదానీ సిమెంట్ పరిశ్రమ దగ్గర భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మాయిపల్లె సర్పంచ్ ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల కిందట రైతులు భూముల ను త్యాగంచేసి సిమెంట్ పరిశ్రమకు అప్పగిస్తే వారు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతతో కలిసి ధర్నా నిర్వహిస్తున్నామని పెన్నా అదానీ సిమెంట్ పరి శ్రమ యాజమాన్యం వెంటనే నిరుద్యోగులను గుర్తించి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు గోపాల్‌రెడ్డి, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో మెను ప్రకారం ఆహారం ఇవ్వాలి



**నందికొట్కూరు,జనవరి 31,ప్రభాతవార్త:** ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని మెను ప్రకారం అంధించాలని సిడిపిఓ కోటేశ్వరి తెలిపారు. శుక్రవారం నందికొట్కూరు ప్రాజెక్టులో సెక్టార్ మీటింగ్‌ను నిర్వహించి అంగన్వాడీ కార్యకర్తలు 0.5 చిన్నారులకు ఎత్తులు, బరువులు వేయడంపై సిడిపిఓ, ఏసిడిపిఓ అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు చిన్నారులచే కచ్చితంగా వర్క్ బుక్ రాయించాలని, అంగన్వాడీ కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలి,ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కిచన్ గార్డెన్ పెంచాలి, కార్యకర్తలు తప్పని సరిగా సమయపాలన పాటంచాలి, పిపి1,పిపి.2 వర్క్ పిల్లలచే రాయించాలి, రిజిష్టర్లు అన్ని సక్రమంగా ఉండాలని వారు తెలిపారు. అంగన్వాడీ కార్య కర్తలు కేంద్రాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ మంగవల్లి, సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, పావని, హేమలత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**:- సర్పంచ్ చలవాది రంగమ్మ**



**హొళగుంద,జనవరి 31,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హొళగుందలో గ్రామస్తులు ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం హొళగుందలోని ఆయా కాలనీల్లో దోమల బెడద ఎక్కువగా ఉండడంతో ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు దుమ్ము,ధూళి ఎక్కువగా ఉండడం వలన వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని చల్లిస్తామన్నారు. అలాగే జాతరను పురస్కరించుకుని స్థానిక తేరుబజారులో తడి,పొడిచెత్తను పంచాయతీ సిబ్బంది ద్వారా ట్రాక్టర్లలో తరలించినట్లు తెలిపారు. గ్రామంలో వీధిలైట్లు,తాగునీరు,డ్రైనేజీ సమస్యలు ఏవైనా ఉంటే చరవాణి ద్వారా లేదా అర్జీల రూపంలో తమకు అందచేస్తే వెంటనే ఆయా కాలనీల్లో పంచాయతీ సిబ్బందితో పనులు చేపడతామన్నారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బి..ప్లస్ గ్రేడ్



**నందికొట్కూరు,జనవరి 31,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బి..ప్లస్ గ్రేడ్ వచ్చినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత తెలిపారు. శుక్రవారం కళాశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో గ్రేడ్ పత్రాన్ని విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు గత నెలలో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ పి.ఆర్.టీం విశ్రాంత ఉపకులపతి డా. రాజేష్‌కుమార్ సింగ్ డాకారే, నేతృత్వంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ప్రియం పీ.కే., డా.రాజేష్ లతానే లతో కూడా త్రీసభ్య కమిటీ మూడు రోజుల పాటు నందికొట్కూరు డిగ్రీ కళాశాలను సంధర్శించి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారని అంతే కాక అధ్యాపక బృందానికి కళాశాల అభివృద్ధిపై పలు సలహాలు చేశారని ప్రిన్సిపల్ తెలిపారు. 2008లో సి.గ్రేడ్, 2015లో బి.గ్రేడ్ వచ్చిందని, 2025లో బి.గ్రేడ్ ప్లస్ వచ్చిందన్నారు. ఈ గుర్తింపు రావడంలో సిబ్బంది కృషితో పాటు కళాశాల పూర్వపు విద్యార్థి శ్రీరామ థియేటర్స అధినేత మండ్లెం రామిరెడ్డి, తాటిపాడు హాజీమాబు సాహెబ్, శ్రీనవంది హైస్కూల్ డైరెక్టర్ బి.శ్రీధర్, తదితరులు అంధించిన సహాయ సహాకారాల వలన బి..గ్రేడ్ ప్లస్ రావడం హర్షణీయమని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓమ్ని హాస్పిటల్‌లో రోగుల మృతిపట్ల సమగ్ర విచారణ జరిపించాలి

**-ఏఐవైఎఫ్**



**కర్నూలు హాస్పిటల్, జనవరి 31, ప్రభాతవార్త:** ఓమ్ని ఆసుపత్రిలో సర్జరీలు చేయించుకున్న పేషెంట్లు, సర్జరీలు వికటించి పేషెంట్లు వరుసుగా మరణాలు జరుగుతున్నాయని ఓమ్ని హాస్పిటల్‌లో మరణాల పట్ల సమగ్ర విచారణ జరిపించి ఓమ్ని హాస్పిటల్ సీజ్ చేయాలని ఆఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శాంతికళకు వినతిపత్రం అందజేశారు. ఈసందరభంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ ఓమ్ని హాస్పిటల్‌లో హార్ట్ సర్జరీ చేయించుకున్న పేషెంట్లు వైద్యుల నిర్లక్ష్యం వల్ల సైడ్ ఎఫెక్స్ ఎక్కువై మరలా ఓమ్ని హాస్పిటల్ వైద్యం కోసం వస్తే సర్జరీ చేసిన డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల అనేక మంది మృతిచెందడం జరిగిందని వారు అవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ ప్రాణాలు కాపాడడానికి ఏర్పాటు చేశారా లేదా వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలు తీయడానికి ఏర్పాటు చేశారా అన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. నిర్లక్ష్యం వహించిన డాక్టర్ల పట్టాను రద్దుచేయడంతో పాటు ఓమ్నిహాస్పిటల్‌ను సీజ్‌చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు లేనిపక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, అఖిల్, రామాంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఆదోని అర్బన్,జనవరి 31,ప్రభాతవార్త:** పట్టణంలోని టిజిఎల్ కాలనీలో శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో దేవాలయ 25వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని దేవాలయంలో సాయిబాబాకు ఉదయం 5గంటలకు కాకడ హారతి,అభిషేకం,అష్టోత్తరంతో పాటు విశేష పూజలు నిర్వహించారు. 10గంటలకు భజన కార్యక్రమం,12గంటలకు పల్లకిసేవ, 12.30గంటలకు మహామంగళారతి,మద్యాహ్నం 1గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ వీరాస్వామి ఆద్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెంబర్లు డిష్ ప్రసాదు, సురేష్‌కుమార్, హరి,టిజి రాంప్రసాద్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈపూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆత్మార్పణ దినోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి బీసీ దంపతులు
- టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో మంత్రి దంపతులకు ఘనంగా స్వాగతం



**బనగానపల్లెరూరల్, జనవరి31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కొండపేటలో వెలసిన ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఇందులో భాగంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దంపతులు ఆలయం వద్దకు చేరుకోగానే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమప్రాధాన్యత దక్కుతుందని, అన్ని వర్గాలు, కులాలు గత ఎన్నికల్లో మమ్మల్ని ఆదరించడంతోనే 164 సీట్లను సాధించగలిగామని తెలిపారు. అలాగే ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, కూటమి పెద్దలకు మంత్రి ఆర్యవైశ్యుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం పెనుగొండకు వెళ్లి వాసవిమాత అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆశీస్సులతో మన రాష్ట్రం, ప్రజలు, రైతన్నలు, వ్యాపారులందరూ సుభిక్షంగా ఉండాలని మంత్రి అమ్మవారిని కోరుకున్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి దంపతులను ఆర్యవైశ్యులు శేషవస్త్రాలు, శాలువలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు టంగుటూరి శీనయ్య, కాసుల జంగంశెట్టి, జక్కా శ్రావణ్, శ్రీరామ వెంకటసుబ్రహ్మణ్యం, గుండా శ్రీనివాసులు, గుండా మురళీ, బచ్చు భాస్కర్, బండారు ప్రకాష్, బండారు లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలను ప్రోత్సహించాలి

- జిల్లా వైద్యాధికారిడాక్టర్ వెంకట రమణ



**జూపాడుబంగ్లా, జనవరి 31, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ సూచించారు. మండలంలోని పారుమంచాల, జూపాడు బంగ్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పిహెచ్‌సిలకు వస్తున్న రోగుల వివరాలు, సిబ్బంది హాజరు నమోదు రిజిష్టర్, ప్రతి నెల చికిత్సలు అందించే ఏఎన్‌సి రిజిస్టర్లను పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది విధులకు హాజరవుతున్నారా.. లేదా అని ఆరా తీశారు. పారుమంచాలలో జరుగుతున్న లెప్రసీ సర్వే, డ్రైడే ఫ్రైడేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవాలని, సాధారణ ప్రసవాల వల్ల కల్గే లాభాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈడిడి క్యాలెండర్ ఆధారంగా గర్భవతులు ప్రసవాల కోసం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చే విధంగా ఆరోగ్య కార్యకర్తలు చర్యలు చేపట్టాలని సూచించారు. జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవాలకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐదు ప్రసవాలు చేయాలన్నారు. ప్రాథమిక ఆతరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి పేదలు ఎక్కువగా వస్తారని వారికి సరైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు లేకున్నా ప్రభుత్వ అస్పత్రులకు వచ్చిన రోగులను కావాలని ప్రయివేట్ ఆస్పత్రులకు పంపినట్లు తమ దృష్టికి వస్తే ప్రభుత్వ డాక్టర్లు, వైద్య సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పారుమంచాల ఆరోగ్యకేంద్రం పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుక్క, పాము కాటు వ్యాక్షన్లు అందుబాటులో వున్నాయన్నారు. దీబగుంట్ల, జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో మాత్రమే ప్రసవాలు జరగడం లేదని, వీటిలో త్వరలో ప్రసవాలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా లెప్రసీ సర్వేలో ఇప్పటి వరకు 35 లెప్రసీ కేసులు నమోదైయాని జిల్లా లైప్రసీ అధికారి శారదా బాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గంగాధర్, హెల్త్ సూపర్‌వైజర్ రాముడు, యూడిసి శ్రీలత, స్టాఫ్ నర్సులు ష్యారూణ్,సరిత, ల్యాబ్‌టెక్నిషియన్ చెంచన్న తదితరులు పాల్గొన్నారు.

# వేల్పనూరు ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీచేసిన డిఎంహెచ్ఓ



**వెలుగోడు, జనవరి 31, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలోని వేల్పనూరు ప్రభుత్వాసుపత్రిని శుక్రవారం డిఎంహెచ్ఓ వెంకటరమణ ఆకస్మిక తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి నందు నిర్వహిస్తున్న అటెండెన్స్, రిజిష్టర్‌లతో పాటు ఓపి, పలు రికార్డులను ఆయన తనిఖీచేశారు. ఆసుపత్రి వైద్యులు జహీర్‌వలి, గుంతకందాల గ్రామంలో ఫీల్డ్ విజిట్‌లో ఉన్నట్లు తెలుసుకున్నారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ డెలవరీ కేసులను ఇంప్రూచేయాలని ఎల్‌సిడిసి సర్వే, ఎన్‌సిడిసి సర్వేతో పాటు ఆర్బీఎస్, డ్రైవ్ డే ఫ్రైడేను పిఎంఎవై కార్డ్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రికార్డులు వైద్యసిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు సలహాసూచనలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో వైద్యులు ప్రణీత్, ఎంపిహెచ్ఈ శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నిషియన్ శ్యాం, స్టాఫ్ నర్సు అనిత, ఎంపిహెచ్ఏ రామాంజనేయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు మంది ఉపాధ్యాయులకు, హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు

- పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి
- పది స్టడీ అవవర్స్ అకస్మిక తనిఖీ చేసిన డిఈఓ



**వెలుగోడు, జనవరి 31, ప్రభాతవార్తః** వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐదు మంది ఉపాధ్యాయులతో పాటు ప్రధానోపాధ్యాయునికి శుక్రవారం జిల్లా ఉన్నత విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ తెఇపారు. రాష్ట్ర ప్రభుత్వం పదవతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉదయం 8 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 5 వరకు సబ్జెక్టు వారిగా రోజువారిగా ఉపాధ్యాయులు హాజరయి స్టడీ అవర్స్ నిర్వహించాలని అదేశాలు ఇవ్వడం జరిగిందని డిఈఓ తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉదయం 8 గంటలకు తనిఖీ చేయగా ఒక్క ఉపాధ్యాయుడు కూడ సోషల్ సబ్జెట్ స్టడీ అవర్స్‌కు హాజరకాకపోవడం ఆయన ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ పదవతరగతి విద్యార్థులు వందశాతం ఉతీర్ణత కావాలని వందరోజుల ప్రణాళికను ప్రతిష్టాత్మంగా తయారుచేసి అమలు చేయాలని అదేశాలు ఇస్తే స్టడీ అవర్స్ నిర్వహించకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అనంతరం ఏపీమోడల్ పాఠశాల, కెజిబివి పాఠశాల పదవతరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఈపబ్లిక్ పరీక్షల్లో అందరు బాగచదవి ఉత్తీర్ణులు కావాలన్నారు. ప్రశ్నాపత్రం ఏవిధంగా వస్తుంది అందులో సమాధానాలు ఏవిధంగా రాయాలి, ఏవిధంగా పరీక్షలకు తయారుకావాలి పలు విషయాలు విద్యార్థులకు తెలిపారు. అయా కార్యక్రమాల్లో డిఈఓ వెంట ఎంఈఓ బ్రహ్మం నాయక్, ఏపీ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నళిని, కెజిబివి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రిని అవమానించిన మున్సిపల్ అధికారులు

: మేము ఇంతే మమ్ములను ఎవరు ఏమి చెయ్యలేరు?

: మంత్రి కోసం ఏర్పాటు చేసినప్లెక్సీలను తొలగించారటా..!?



**నంద్యాల, జనవరి 31,ప్రభాతవార్తప్రతినిది :** జిల్లా కేంద్రమైన నంద్యాలలో గత రెండు రోజులుగా క్రీడ పోటీలు నిర్వహిస్తున్నారు. అయితే ఆశాఖ మంత్రి రాంప్రసాదరెడ్డిరాక సందర్భము బారీగా ప్లెక్సీలు ఏర్పాటు చేసిన అయన వచ్చే చివరి నిమిషమంలో వాటిని తొలగించారని సెపక్ తక్ర ఫెడరేషన నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. బుదవారము నుండిజిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలోని యస్‌బిఐ కాలనీలో సెపక్ తక్ర ఫెడరేషన్ నేతృత్వంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో 29 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు..దీని కోసంప్రారంభోత్సవాలకు న్యాయ శాఖ, క్రీడాల శాఖ మంత్రులక ఉ అహ్వానము ఉంది.అయితే ఈకార్యక్రమానికిక్రీడల శాఖ మంత్రి మాత్రమే హాజరు అయ్యారు. ఈ పోటీలకు సహకరించాలని ఎలక్ట్రిల్, హెల్త్, పోలీసు, మున్సిపాల్ శాఖలను కోరారు. దీనితో మిగతా శాఖలు ఎంతో సహకరించాయని వారు అంటున్నారు. కాని ఒక్క మున్సిపల్ శాఖ మాత్రము క్రీడాల పోటీలను తిలకించడానికి రాక పోయిన పర్వాలేదు కాని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి రాంప్రసాదరెడ్డి వచ్చే చివరి నిమిషములో ప్లెక్సిలు, బ్యోనర్లు తొలగించారని నిర్వాహకులు అరోపిస్తున్నారు. సాక్షత్తు క్యాబినెట్ హోదాలో ఉన్న రాష్ట్ర మంత్రి వస్తే ఇలా మున్సిపల్ అదికారులు చెయ్యడము ఏమిటిని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అసలు వీరు మారరా మంత్రి, కాదు, కలెక్టరు కాదు ఓవకరు చెప్పిన మేము సీతయ్య లాంటి వారమే స్థాయి మున్సిపల్ అదికారులు తీరు ఉందని నిర్వహకులు అరోపిస్తున్నారు.

# శాప్ చైర్మన్‌కు ఘనసన్మానం



**నంద్యాల, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధిః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి (శాప్) చైర్మన్ రవి నాయుడును నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్ ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫీజు పోస్టర్‌ను అవిష్కరించిన కాటసాని



**కర్నూలు అర్బన , జనవరి 31, ప్రభాతవార్తః** ఫిబ్రవరి 5 విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నంద్యాలలోని ఉదయానంద హోటల్ నుండి కలెక్టర్ అఫీస్ వరకు ర్యాలీకి వెళ్లి నంద్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తమ స్వగృహం నందు విద్యార్థి విభాగం నాయకులు మరియు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు పోస్టర్‌నుఅవిస్కరించారు. విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తు చంద్రబాబు సర్కార్‌పై నిరసనగా ఈకార్యక్రమానికి ప్రతి విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు వైసీపీ నాయకులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల జిల్లా, మండల అద్యక్షులు, వైసీపీ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

# ఆరు రోజులైనా .. క్రిష్ణగిరి మద్యం షాపుకు నమోదు కాని ధరఖాస్తులు

- పది శాతం ఇస్తే .. లాభాలు రావనే ముందుకు రాని గీతా కులాలు
- గడువుకు ఇంకా ఐదు రోజులే...!

**కోడుమూరు,జనవరి 31, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పది శాతం గీతా కులాలకు కేటాయించిన మద్యం దుకాణాలకు జనవరి 27వ తేదిన నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం సూచించిన మేరకు కేటాయించిన మద్యం షాపులలో కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిష్ణగిరి మండలానికి ఒకటి మద్యం దుకాణంను గీతా కులాలకు కేటాయించడం జరిగింది. ఈ దుకాణం కోసం ధరఖాస్తు చేసుకునే లబ్దిదారులు ఇది వరకు ఉన్న పాలసీనే కొనసాగించేలా ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. మద్యం దుకాణం కోసం ధరఖాస్తు చేసుకునే లబ్దిదారులు 2లక్షల రూపాయలను ధరఖాస్తు రుసుంను చెల్లించాల్సి ఉంది. మద్యం షాపు కోసం ధరకాస్తు చేసుకునే వారు గీతా కులాలకు సంబందించిన కుల జాబితాను జతపర్చాల్సి ఉంటుందని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల తెలిపారు. లబ్దిదారులంతా ఫిబ్రవరి 5వ తేది సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

**ఆరు రోజులైనా .. ముందుకు రాని గీతా కులాలు ః** మద్యం షాపుకు నోటిఫికేషన్ వచ్చి ఆరు రోజులనా ఇంత వరకు ఒక్క దరఖాస్తు కూడా నమోదు కాక పోవడం గమనార్హం. ఈ షాపు కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఇది వరకే స్థానిక ఎక్సైజ్ అధికారులు గీతా కులాల వారికంతా పత్రికా ముఖంగా ప్రకటనను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ షాపుకు గడువు ఇంకా ఐదు రోజులో ఉన్నా వారి నుంచి ధరఖాస్తులు రావడం లేదు. మద్యం షాపుకు ప్రభుత్వం సూచించిన మేరకు 2 లక్షల రూపాయల ధరఖాస్తు సొమ్మును చెల్లించేందుకు సిద్దంగా ఉన్నా .. తమకిచ్చే పది శాతం కమిషన్ సరిపోదనే కారణం చేతనే మద్యం టెండర్ దాఖలకు ముందుకు రావడం లేదనే విషయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. కోడుమూరు ఎక్సైజ్ పరిధిలో ఉండే మద్యం షాపుల నిర్వాహకులంతా ఆ దుఖాణాలను దక్కించుకునేందుకు పోటా పోటీతో లక్షలాధి రూపయాలను వెచ్చించుకొని షాపులను దక్కించుకున్న వారి ఆశలు మూడు నాళ్ల ముచ్చటగా మారి పోయింది. మద్యం నిర్వాహకులకు ప్రభుత్వం ఇచ్చే పది శాతం కమీషన్ వారి ఆశలపై నీళ్ళు చల్లిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ కమీషన్లతో తామంతా పెద్ద ఎత్తున నష్ట పోయామని వాపోతున్నారు. అందుకే ప్రస్తుతం గీతా కులాలకు కేటాయించిన మద్యం షాపు కోసం నమోదు చేసుకునేందుకు ముందుకు రావడం లేదనేది స్పష్టం అవుతోంది.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు



**బనగానపల్లె, జనవరి31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు స్వచ్ఛభారత్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సబ్‌డివిజన్ డీఈ మధుసూదన్, ఏఈ సాయికృష్ణ, సంజామల ఏఈ హరీష్ కుమార్, కొలిమిగుండ్ల ఏఈ కరీముల్లా, కోవెలకుంట్ల ఏఈ సాయి ధీరజ్ కుమార్, అవుకు ఏఈ కిరణ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు సచివాలయాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి నూతన పాలసీ తీసుకువస్తాం

-శాప్ చైర్మన్ రవి నాయుడు



**ఆళ్లగడ్డ, జనవరి 31, ప్రభాతవార్తః** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి నూతన స్పోర్ట్స్ పాలసీ తెచ్చి అభివృద్ధికి మరింత కృషిచేస్తామని ఏపీ స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ వచ్చిన ఆయన స్థానిక కేవికే ఇండోర్‌స్టేడియం, భూమా బాలిరెడ్డి ఇండోర్ స్టేడియంలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల సంస్థ ద్వారా క్రీడాభివృద్ధికి నిధులను కేటాయించి స్టేడియంలను అభివృద్ధి చేస్తామన్నారు. క్రీడాకారులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ పెంపుకు కృషిచేస్తామని ఆయ తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ కెవికె స్టేడియం ఇంచార్జీ రమణ ఆధ్వర్యంలో క్రీడాకారులు, ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ శాప్ చైర్మన్ రవి నాయుడులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నంద్యాలజిల్లా డిఎస్‌డిఓ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ హేమలతను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**ఆదోని అర్బన్,జనవరి 31,ప్రభాతవార్త** పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆదోని నూతన డిఎస్పీ హేమలతను శుక్రవారం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయకృష్ణ మాట్లాడుతూ దాదాపు 14సం॥ల తర్వాత ఆదోనికి మహిళా పోలీస్ రావడం చాలా సంతోషించాల్సిన విషయమన్నారు. సమాజసేవ,రోడ్డు భద్రత,శాంతిభద్రతలు,చైల్డ్ లేబర్ అంశాలపై చర్చించామని తెలిపారు. అనంతరం ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని జ్ఞాపికగా అందించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రమాకాంత్,బిజెవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీనివాస ఆచారి,వాల్మీకి సాయిప్రసాద్,ఎన్‌డిఏ కూటమి సోషల్ మీడియా వర్కర్ రవి,బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ,అంజయ్‌కుమార్,ఉపేంద్ర మోహన్,శ్రీకాంత్,మైనార్టీ నాయకులు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని, జనవరి 31, ప్రభాతవార్త :** విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ,తెదేపా బిసి సెల్ నాయకుడు వడ్డెమాన్ గోపాల్‌లు అన్నారు. ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌బాబు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబునాయుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెంచ్ ఏర్పాటు కోసం మొదట రాష్ట్ర మంత్రి మండలిలో ఆ తర్వాత శాసనసభలో తీర్మాణం చేశారన్నారు. ఈ ప్రతిపాదనపై అభిప్రాయాలను తెలిపేందుకు కాంపిటెంట్ అథారిటీ(హైకోర్టు న్యాయమూర్తులు-ఫుల్ కోర్ట్) ముందు ఈ వ్యవహారాన్ని ఉంచాలని గతేడాది అక్టోబరు 28న హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాశారని,దానికి స్పందనగానే ఇప్పుడు 15మంది న్యాయమూర్తులకు సరిపడా సౌకర్యాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేయమని హైకోర్టు రిజిస్ట్రార్ అడిగారన్నారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ వేగం అందుకొని ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం నిబద్దత పాటించిందని ఆమె అన్నారు.

# వైభవంగా.. శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి31,ప్రభాతవార్త** లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



# ఆక్రమణకు గురయిన.. సిసిరోడ్డు..!

- రోడ్డుపైనే డ్రైనేజీనీరు ప్రవాహం
- బురదయంగా మారిన రోడ్డు
- రోడ్డుపై బోల్తాపడిన ఆటో
- తప్పిన ప్రాణాపాయం



**రచ్చుమర్రి(మంత్రాలయం), జనవరి 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలోని సిసిరోడ్డు ఆక్రమణకు గురయింది.సిసిరోడ్డు సగంవరకు ఆక్రమణకు గురికావడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్డుపై డ్రైనేజీనీరు ప్రవహిస్తుండడంతో ఈరోడ్డుపై ప్రజలునడవడానికి కూడా చాలా కష్టంగా మారింది.సిసిరోడ్డు పక్కనే ఓవ్యక్తి ఇల్లు నిర్మించుకొని సగం సిసిరోడ్డు వరకు తనయింటికి మెట్లు వేసుకున్నాడు.ఈరోడ్డుకు డ్రైనేజీ కాలువ నిర్మించకపోవడంతో కాలనీవాసుల డ్రైనేజీనీరు మొత్తం ఈరోడ్డుపైనే నిల్వవుంటోంది.ఈనీటిలో ప్రతిరోజు పందులు,కుక్కలు ఆవాసం చేసూవుంటాయి. ఈరోడ్డుపై ప్రతినిత్యం ట్రాక్టర్లు, ఆటోలు తిరుగుతూ ఉంటాయి.రోడ్డు సక్రమంగా లేకపోవడంతో సుమారు మోకాళ్ళలోతు నీరు వచ్చిచేరింది.ఈరోడ్డు అస్థవ్యస్థంగా ఉండడంతో గతరెండు రోజులక్రితం ఈరోడ్డుపై ఓఆటో బోల్తాపడింది.అదృష్టవశాత్తు ఆటోలోని వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు.ఈరోడ్డుపై ఆక్రమణలు తొలగించి రోడ్డుకు డ్రైనేజీనీరు నిర్మించాలని ప్రభుత్వ అధికారులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సిసిరోడ్డు ఆక్రమణలు తొలగించి, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

